# "ఫైన్ నియర్ డైనింగ్ టేబిల్"

—ప్రియ నోరి, స్కార్స్‌డేల్, న్యూ...

అమ్మమ్మ అనే మాట ఎంత తియ్యగా ఉంటుందో నేను చాలా ఆలస్యంగా తెలుసుకున్నాను. నాకు మా మమ్మీ ఎంత యిష్టమో మమ్మీకి వాళ్ళ మమ్మీ అన్నా అంత యిష్టమేగదా! mom's mom = అమ్మమ్మ అని ఇదివరకు నాకు clear గా తెలియదు.

నేను చాలా చిన్న బేబీగా ఉన్నప్పుడు నన్ను అమ్మమ్మే పెంచిందట. అమ్మ ఉద్యోగానికి వెడితే అమ్మమ్మ పాడే పాటలు వింటూ ఒళ్ళో హాయిగా నిద్రపోయే—దాన్నట. అప్పుడు నేను చిన్న బేబీనవటంచేత నాకు గుర్తులేదు. కొద్దిగా మాటలు వస్తున్నప్పుడు నాకు రైమ్సు నేర్పించేదట. అమ్మమ్మ వాళ్ళ ఊరు వెళ్ళిపోయేసరికి నాకు గట్టిగా రెండు పుట్టిన రోజులైనా అవలేదు. అందుకని అదీ నాకంతగా గుర్తులేదు.

నాకు గుర్తున్న విషయాలు కెన్ని ఇప్పటికీ మర్చిపోలేను. ఓసారి అందరం ఎక్కడికో వెడుతున్నాం. చాలా దూరప్రయాణం వల్ల మాకు బోర్ పుట్టి అన్నయ్య, నేను కొంచం అల్లరి మొదలుపెట్టేం. అమ్మకి విసుగు పుట్టి – "స్వాధ్యాయ camp లో ఇచ్చిన హోంవర్కు చదువుకోకూడదా! అల్లరి చెయ్యొద్దు. చాలా దూరం వెళ్ళాలి." అని కోప్పడింది. మమ్మీ మాటలు తాను సెకండు చేస్తున్నట్లు డాడీ తన ముందరున్న అద్దాన్ని తిప్పి– దాంట్లోంచి నన్ను చూస్తున్నారు. నేను చదవడానికి పుస్తకం తెరిచి ఇంగ్లీషు వెర్షన్‌లో యిచ్చిన సంస్కృతశ్లోకాలను చదవటం మొదలెట్టేను – ఇంగ్లీషు ఏక్సెంట్‌తో. సంస్కృతం బాగా తెలిసిన అమ్మమ్మకి వినడానికి ఇంపుగాలేదు గాబోలు – "అలాకాదు తల్లీ – నేను పదిసార్లు చెప్పిస్తాను. నా వెనకాలే నువ్వు అను. సంస్కృత శ్లోకాలు స్వంతంగా చదువుకునేకంటే – నోటితో వల్లె వేస్తే తొందరగా వస్తాయి" – అని అమ్మమ్మ చెప్పి – నాతో పదిసార్లు చెప్పించింది. అంతే శ్లోకం వచ్చేసింది. అల్లాగా ఒక్క అరగంటలో నాలుగు శ్లోకాలు నేర్పించింది అమ్మమ్మ.

వేసవికి ముందరే విత్తనాలు ఇంట్లో పెట్టి – మొక్కలు మొలిపించి, కొంత పెద్దవయ్యాక – వేసవిరాగానే బయట పాతేది. అమ్మమ్మ పెంచిన తోటనిండా రంగురంగుల పూలు. ఎంతో బాగుండేది చూడ్డానికి. చుట్టు ప్రక్కల చాలామంది యిళ్ళకంటే మా యింటి తోట అమ్మమ్మ వచ్చిన సంవత్సరం బాగుండేది. నేను అమ్మమ్మ ఎన్నో ఫోటోలు తీసుకునేవాళ్ళం.

ఇలాంటి గమ్మత్తులు అమ్మమ్మ దగ్గర చాలా ఉండేవి. కుట్లు, అల్లికలు, ముగ్గులు అన్నీ నేర్చుకోవాలని ఉండేది నాకు. ఎల్లాగో అల్లాగ మఫ్లర్ వెయ్యడం నేర్చుకున్నాను. నేను స్కూలు నుంచి రాగానే నాకు ఏది కావాలంటే అది చేసి పెట్టేది.

ఒకసారి అమ్మమ్మ దగ్గర పడుకుని "అమ్మమ్మా, కథలు చెప్పవా" అని అన్నాను. "ఓకే, కానీ ఒక్క షరతు. ఏమిటంటే – ప్రతి కథ చివర నేనొక్క ప్రశ్న వేస్తాను. నువ్వు దాన్ని చెప్పాలి" అంది. ఈసారి ఓకే అనడం నావంతు అయింది.

"కాపువాడు – ఇనుప గొడ్డలి" కథ చెప్పింది. విన్నాను. కాపువా... మంచి లక్షణం ఏమిటి అంది – honesty అన్నాను. కళ్ళు కొంచెం ... కనీకనపడని చిన్న చిరునవ్వు పెదాల మీద కనబరచి మమ్మీకేసి చూసింది.

"కాపువాడు – బాతు – బంగారు గుడ్లు" కథ చెప్పింది. మళ్ళీ ... వేసింది. greed అన్నాను. శభాష్ అంది. ఆ పదానికి అర్థం తెలియలే...

"తాబేలు – కుందేలు" పరుగు పందెం కథ చెప్పింది. మళ్ళీ ప్రశ్న... ర్కోవలసి వచ్చింది.hasty అన్నానే కానీ సరిగ్గా చెప్పలేకపోయా... is a waste కుందేలుకి – slow and study wins the race – అని చెప్పింది. అంతటితో అయిపోలేదు అమ్మమ్మ వ్యాఖ్యానం... తొందరపడకూడదని – నిదానంగా అన్నీ చేసుకోవాలనీ – స్వంతంగా ... బట్టలు సర్దుకోవాలనీ నిదానంగా చెప్పేది. చేసేది. చేయించేది. ... భిన్నాలు చేస్తుంటే లైన్ మీద నీట్‌గా ఎట్లా వెయ్యాలో చెప్పా... Oh!God!! ఒక పేపరు మీద 12 లెక్కలు చెయ్యగలిగాను. ... అనుకోండి.

అమ్మమ్మ ఎప్పుడొచ్చినా – మంచి స్వీట్లు, మంచి మంచి ఊరగాయ... లంగా, జడకుప్పెలు, బంగారుగాజులు తెచ్చిపెడుతుంది. తెల్లారగట్ల లేచి ... శ్లోకాలు, దేముడి మీద మేలుకొలుపులు పాడుతుంది. వాటిని వినడా... బాగుంటాయి. అందుకనే అమ్మమ్మ వస్తుందంటే నాకు వసంతా... వుంటుంది. అమ్మమ్మ మాట చద్దెన్నంమూటే (ఆంధ్రా స్టేట్‌లో ... చద్దెన్నం).

అమ్మమ్మంటే ఒక విధంగా భయం కూడా ... ఒకసారి ప్రసాద్ ... కొడుకు మా ఇంట్లో రెండురోజులు ఉండడానికి వచ్చేడు. వాడూ ... క్లాసులో ఉన్నాడు. డైనింగు టేబిల్ దగ్గర ఇంగ్లీషు మాట్లాడితే 5 ... అంది అమ్మమ్మ. దాంతో ప్రవీణ్, నేనూ హడిలిపోయి, చచ్చినట్లు తెలుగు ... డడానికి ప్రయత్నించేవాళ్ళం. లేకపోతే మా పాకెట్‌మనీ ఖాళీ అయిపోతుంది... కొద్దిరోజుల్లోనే నేను నాకు కావలసిన మేర తెలుగులో మాట్లాడగలిగేదాన్ని... నాకు రెండోభాష వచ్చిన ఘనత అమ్మమ్మదే.

అమ్మమ్మ అమ్మకేసి చూసి నవ్వుతూ – "అది నా మనుమరాలి" ... అమ్మ అమ్మమ్మకేసి చూసి "అది నా కూతురు" అంది. వాళ్ళిద్దరూ ... వాదించుకుంటున్నది ఎందుకో తెలియక ఇద్దరి కేసి చెరోసారి చూస్తూ ... నా వంతు అయింది.

---

## మీమాంస

**నాడు**

చిరునవ్వు సిరినవ్వయే
వేళ
ముత్యాల్లా మెరిసాయి –
దానిమ్మ గింజల వరుసలో
అపురూపంగా వెలిగిన పై పళ్ళు

అంతేనా –
మెరిసే కళ్ళు
పువ్వులా విరిసిన వళ్ళు
ఏకాంత సౌరభం
కదిలే స్వర్గం.

**నేడు**

ఎప్పుడు నోరు తెరుస్తుందోననే
చెరుకు
మొహం చూడాలనే భయం
పొరపాటున చూస్తే
కొనదేలిన డ్రాక్యులా కోరలు

అంతేనా –
నిందించే కళ్ళు
రోగిష్టి వళ్ళు
సన్యసించాలనిపించే
సమస్యల తోరణం.

—హర్ష
శ్రీహరికోట – ఆం.ప్ర

---


## సమగ్ర ఆంధ్ర సాహిత్యము

చాళుక్య యుగము నుండి
ఆధునిక యుగము దాకా
14 సంపుటములలో వివరముగా
విశదీకరించబడ్డది. అత్యంత
శ్రమ తీసుకొని శ్రీ ఆరుద్ర
గారు రూపొందించబడినది.
ప్రతి తెలుగు వారింట్లో
ఉండదగినది.
ప్రతులకు:
త్రివేణి గురికార్

**14 Hidden Glen Dr.**
**Parsippany, NJ 07054**
**(201) 335-0118**
(Only a few deluxe
editions are printed.
Please reserve your
copy)